# మనం





## నిజామాబాద్
## కామారెడ్డి

ఆదివారం । 21 । జూన్ । 2026 పేజీలు: 9


# రైతు సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి



- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

రైతు బీమా క్లెయిమ్లు వెంటనే విడుదల చేయాలి.

- రూ. 441.23 కోట్ల రైతు బీమా ప్రీమియం బకాయిలు పెండింగ్.

- నిలిచిపోయిన రూ. 7,606 రైతు బీమా క్లెయిమ్లు.

- వెంటనే బకాయిలు చెల్లించి క్లెయిమ్లు మంజూరు చేయాలని డిమాండ్

3

# ఓటరు జాబితాలో ప్రతి అర్హుడు ఉండేలా చూడాలి



- ఎస్ఐఆర్-2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

- ఓటరు అవగాహన కోసం నిర్వహించిన 2కే రన్కు కలెక్టర్ జెండా ఊపి శ్రీకారం.

- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని కలెక్టర్ వ్యాఖ్య.

- జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఇంటింటి సర్వే.

2





## ప్రభుత్వ సలహాదారు ఎంపీని కలిసిన వినయ్ రెడ్డి

ఆర్మూర్, జూన్ 20 (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు ఎంపీ వెం నరేంధర్ రెడ్డిని కలిసి ఆర్మూర్ పట్టణ మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని, అలాగే మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అలాగే నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎస్డిఎఫ్ ద్వారా 5 కోట్లు నిధులు ప్రభుత్వం నుండి వెంటనే మంజూరు చేపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. దానికి ఎంపీ సానుకూలంగా స్పందిచడని వినయ్ రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల అమలులో జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు



- రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్లో కామారెడ్డి జిల్లాకు 2వ స్థానం ఇళ్ల మంజూరులో 4వ స్థానం.

- చెల్లింపుల్లో 8వ స్థానం, జిల్లాకు మొత్తం 12,090 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

- 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి, 90.52 శాతం ప్రగతి నమోదు. 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తి.

- లబ్ధిదారులకు రూ.238.77 కోట్లు విడుదల.

2



# 40వ ఒలింపిక్ డే
## రన్ ఫిట్‌నెస్‌పై అవగాహన

- క్రీడాస్ఫూర్తి, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించిన అధికారులు.

- జిల్లా ఒలింపిక్ రన్ చైర్మన్ డాక్టర్ జైపాల్ రెడ్డి

2

# ఓటరు జాబితాలో ప్రతి అర్హుడు ఉండేలా చూడాలి

- ఎస్ఐఆర్-2026 ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.
- ఓటరు అవగాహన కోసం నిర్వహించిన 2కే రన్కు కలెక్టర్ జెండా ఊపి శ్రీకారం.
- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని కలెక్టర్ వ్యాఖ్య.
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఇంటింటి సర్వే.








కామారెడ్డి, జూన్ 20 (మనం జిల్లా ప్రతినిధి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక విస్తృత పునర్విమర్శ - 2026 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ 2కే రన్ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు భాగస్వామ్యం కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం, వివరాలు సక్రమంగా ఉండడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

**ఇంటింటికీ ఓటర్ల వివరాల సేకరణ.**

ప్రత్యేక విస్తృత పునర్విమర్శ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, తప్పులు ఉన్న వారు వాటిని సరిదిద్దుకోవాలని కోరారు.

**జూలై 31న ముసాయిదా ఓటరు జాబిత ప్రచురణ.**

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన పూర్తయిన తర్వాత అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించేందుకు సహకరించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్వీ గిరి, జైపాల్ రెడ్డి, ఎంఆర్వో హిమబిందు, మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల అమలులో జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు

- రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్లో కామారెడ్డి జిల్లాకు 2వ స్థానం ఇళ్ల మంజూరులో 4వ స్థానం.
- చెల్లింపుల్లో 8వ స్థానం, జిల్లాకు మొత్తం 12,090 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి, 90.52 శాతం ప్రగతి నమోదు. 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తి.
- లబ్ధిదారులకు రూ.238.77 కోట్లు విడుదల.

కామారెడ్డి, జూన్ 20 (మనం జిల్లా ప్రతినిధి): ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కామారెడ్డి జిల్లా రాష్ట్రంలో విశిష్ట ప్రగతిని నమోదు చేసింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నాయకత్వంలో పథకం అమలు వేగవంతంగా సాగుతుండగా, పలు విభాగాల్లో రాష్ట్ర అగ్రస్థానాల్లో నిలిచింది. జిల్లాకు మొత్తం 12,090 ఇళ్లు మంజూరు కాగా, మంజూరులో రాష్ట్రంలో 4వ స్థానం లభించింది. వీటిలో 10,945 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి చేసి 90.52 శాతం ప్రగతితో రాష్ట్రంలో 2వ స్థానం సాధించింది. అలాగే 6,077 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా, పూర్తయిన ఇళ్ల విభాగంలో జిల్లా 8వ స్థానంలో నిలిచింది. లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.238.77 కోట్లు విడుదల చేయగా, చెల్లింపుల పురోగతిలో కూడా జిల్లా రాష్ట్రంలో 8వ స్థానం పొందింది. కాగా 2,365 మంది లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.31.97 కోట్ల రుణాలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్-2 అమలుకు కూడా జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నాహాలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను గడువులోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడంలో కామారెడ్డి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# 40వ ఒలింపిక్ డే రన్ ఫిట్‌నెస్‌పై అవగాహన

- క్రీడాస్ఫూర్తి, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించిన అధికారులు.
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు సూచన.
- ఎన్సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువకుల విశేష భాగస్వామ్యం.
- జిల్లా ఒలింపిక్ రన్ చైర్మన్ డాక్టర్ జైపాల్ రెడ్డి.



కామారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డిలో నిర్వహించిన 40వ ఒలింపిక్ డే రన్ ఘనవిజయంగా ముగిసింది. బాయ్స్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ శిశు మందిర్ వరకు సాగగా, సుమారు 2 వేల మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా ఒలింపిక్ రన్ చైర్మన్ డాక్టర్ జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా న్యాయమూర్తి నాగరాణి, ఎస్పీ రాజేష్ చంద్ర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి, అదనపు కలెక్టర్లు విక్టర్, గిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ., విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, దేశభక్తి, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను చదువుతో పాటు క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ., జిల్లాలోని ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి ఒలింపిక్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ విజయానికి సహకరించిన అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లకు ఎస్ఐఆర్పై శిక్షణ

**- ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**- తహసీల్దార్ రవీందర్ రావు**



నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్): ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ-2026 (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ గ్రామీణ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బీఎల్ఓ సూపర్వైజర్లకు శనివారం సిరికొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు ఓటరు జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ., 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6ను ఉపయోగించాలని, అర్హులైన యువతను గుర్తించి ఓటరు జాబితాలో నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. అలాగే మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదు ఉన్నట్లయితే వాటిని తొలగించేందుకు ఫారం-7ను వినియోగించాలన్నారు.

ఓటరు పేరు, తండ్రి పేరు, చిరునామా, జన్మతేదీ తదితర వివరాల్లో తప్పులు ఉంటే సరిదిద్దడం కోసం, అలాగే ఒక పోలింగ్ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన ఓటర్ల వివరాల మార్పుల కోసం ఫారం-8ను ఉపయోగించాలని వివరించారు.

ఓటరు జాబితా పరిశుభ్రత, ఖచ్చితత్వం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొంటూ, అధికారులు నిబంధనల మేరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐఆర్-2026కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ ప్రాక్టికల్ సూచనలు అందించారు.





# విద్యార్థులే దేశ భవిష్యత్తు. నాణ్యమైన విద్యకు కృషి చేస్తాం

**- కొండాపూర్ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్ మానస శ్రీధర్.**

నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కొండాపూర్ గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ అన్నారు. శనివారం సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలను, తరగతి గదులను, మౌలిక సదుపాయాలను పరిశీలించిన సర్పంచ్ విద్యార్థులతో ముచ్చటించారు. కొత్త విద్యా సంవత్సరాన్ని లక్ష్యాలతో ప్రారంభించి క్రమశిక్షణతో చదువుకోవాలని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థలకు సూచించారు. అనంతరం మాట్లాడుతూ., ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలి. విద్యార్థుల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాది.



పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరిశుభ్రమైన నీరు తాగడం, వేడి ఆహారం తీసుకోవడం, వర్షంలో తడిసిన వెంటనే దుస్తులు మార్చుకోవడం, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత గురించి



ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా అధికారులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై వివరాలు తెలుసుకుని సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. చిన్నారుల సంరక్షణ, విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. సర్పంచ్ పర్యటనతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది.

# నాగిరెడ్డిపేట మండల సమాఖ్య ఈసీ సమావేశం

నాగిరెడ్డిపేట్, జూన్ 20( మనం న్యూస్): నాగిరెడ్డిపేట మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థాగత నిర్మాణం, బ్యాంకు రుణాలు, స్త్రీనిధి మొండి బకాయిల వసూలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్లు, గ్రామ సంఘాల భవన నిర్మాణాలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ సబ్ కమిటీలు, సిబ్బంది సమన్వయంతో పేరుకుపోయిన మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, వీవో ప్రతినిధులు, సీసీలు రమేష్, నారాయణ, రషీద్, నజీర్, రవి, స్త్రీనిధి మేనేజర్ అమల, అకౌంటెంట్ రాజు, ఆపరేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.**

**రైతు బీమా క్లెయిమ్లు వెంటనే విడుదల చేయాలి.**

**- రూ. 441.23 కోట్ల రైతు బీమా ప్రీమియం బకాయిలు పెండింగ్.**

**- నిలిచిపోయిన రూ. 7,606 రైతు బీమా క్లెయిమ్లు.**

**- వెంటనే బకాయిలు చెల్లించి క్లెయిమ్లు మంజూరు చేయాలని డిమాండ్.**

కామారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రారంభించిన రైతు బీమా పథకం ప్రస్తుతం ప్రీమియం బకాయిల కారణంగా సంక్షోభంలో పడిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసీకి చెల్లించాల్సిన రూ. 441.23 కోట్ల ప్రీమియం బకాయిల కారణంగా 7,606 రైతు బీమా క్లెయిమ్లు పెండింగ్లో ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించి, పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు మరణించిన తర్వాత కుటుంబానికి ఆర్థిక అండగా నిలవాల్సిన పథకం అమలులో జాప్యం జరగడం బాధాకరమన్నారు. రైతు బతికున్నప్పుడు గౌరవం, రైతు లేనప్పుడు కుటుంబానికి భరోసా కల్పించడమే నిజమైన రైతు సంక్షేమమని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పేర్కొన్నారు.

# చిన్న వర్షానికి బస్టాండ్ ఏరియాలో రాకపోకలకు ఇబ్బంది

**- చెరువుగా కనిపిస్తున్న కాలనీ**

బిచ్కుంద, జూన్ 20 (మనం న్యూస్): బిచ్కుంద పట్టణ కేంద్రంలో శనివారం కురిసిన కొద్దిపాటి వర్షానికే బస్టాండ్ మెయిన్ రోడ్డుపై నీరు ఆగడం వలన ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కాలనీలు నీటితో నిండిపోయి చెరువులను తలపించాయి. మరోవైపు ఇళ్లలోకి కూడా మురుగు నీరు చేరింది. దుర్గంధంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






# లోక్ అదాలత్లో రికార్డు స్థాయిలో కేసుల పరిష్కారం

ఎల్లారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో శనివారం జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ, సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా మరియు తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎమ్. సుష్మ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం పొందాయి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల సివిల్, క్రిమినల్, బ్యాంకు, సైబర్ మరియు ఇతర కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించారు. కోర్టు వర్గాల సమాచారం ప్రకారం మొత్తం 561 కేసులు పరిష్కరించబడ్డాయి.

క్రిమినల్ కేసులు 8, జరిమానా: రూ.61,000, అబ్కారీ శాఖ కేసులు 14, జరిమానా రూ.70,000, పిట్టి కేసులు 459, జరిమానా రూ.4,90,800, బ్యాంకు రుణ తగాదాలు 37, పరిష్కరించిన మొత్తం రూ.13,60,092, సైబర్ నేరాల కేసులు 5, బాధితులకు తిరిగి అందించిన మొత్తం రూ.50,729,

సామరస్యంగా రాజీ పడిన క్రిమినల్ తగాదాలు 37, భత్యం కేసులు 1, ఈ సందర్భంగా



న్యాయవాదులు మాట్లాడుతూ., లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరగా, తక్కువ ఖర్చుతో, పరస్పర అంగీకారంతో పరిష్కారమవుతాయని తెలిపారు. లోక్ అదాలత్లో ఇచ్చిన తీర్పులు తుది తీర్పులుగా పరిగణించబడతాయని, వాటిపై సాధారణంగా అప్పీల్కు అవకాశం ఉండదని వివరించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రజలు న్యాయస్థానాల్లో సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని న్యాయవర్గాలు పేర్కొన్నాయి.

ఎల్లారెడ్డి కోర్టులో ఒకే రోజున వందలాది కేసులు పరిష్కారం కావడం న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.



# ధర్మారెడ్డి గ్రామంలో కొమ్మ దత్తుకు ఘన సన్మానం

నాగిరెడ్డిపేట్, జూన్ 20 (మనం న్యూస్): నాగిరెడ్డిపేట మండలం ధర్మారెడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమైక్య నూతన ఇంచార్జ్ ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన కొమ్మ దత్తును మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ., గత వర్షాకాల సీజన్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం సేకరణ చేపట్టి, రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేయడంలో ధర్మారెడ్డి క్లస్టర్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. ధర్మారెడ్డి క్లస్టర్ సీసీగా విధులు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన కొమ్మ దత్తుకు గ్రామ పాలకవర్గం తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ జయరాజు, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు సాయిబాబు, శ్రీకాంత్, యాదవ్వ, హేమలత, సిద్ధవ్వ, నాయకులు నారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లి శివారులో వృద్ధుడి ఆత్మహత్య

**- సోషల్ మీడియా ద్వారా మృతుడి గుర్తింపు.**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.**

నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్) : మునిపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ పొద్దుటూరి సదానందం వృద్ధాశ్రమం వెనుక ఉరివేసుకుని మృతి చెందిన వృద్ధుడిని పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియాలో ప్రచారమైన వివరాల ఆధారంగా మృతుడి బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని అతడిని గుర్తించినట్లు జక్రాన్పల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం, మృతుడు నడుకుడ పెద్ద లస్మన్న (68), తండ్రి పరువన్న, ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందినవాడు. ఆయన నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కంకట గ్రామ నివాసి. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, లస్మన్నకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా వివిధ కారణాలతో వారంతా మృతి చెందారు. దీంతో ఒంటరిగా జీవనం సాగిస్తూ తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ ఉదయం కంకట గ్రామం నుంచి బయలుదేరిన లస్మన్న అంకాపూర్ గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి నడుచుకుంటూ మునిపల్లి శివారులోని శ్రీ పొద్దుటూరి సదానందం వృద్ధాశ్రమం వెనుకకు వెళ్లాడు. అక్కడ ఓ తువ్వాల సహాయంతో చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మృతుడి బావమరిది కుంటోళ్ల లస్మన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి తదుపరి చర్యలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.




# విత్తనాల ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్

బిచ్కుంద, జూన్ 20 (మనం న్యూస్): బిచ్కుంద మండలంలోని విత్తన మరియు ఎరువుల దుకాణాలు మరియు గోదాముల్లో వ్యవసాయ అధికారి అమర ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ సందర్భంగా గోదాముల్లోని విత్తనాలు మరియు ఎరువుల నిల్వలు పరిశీలించారు. అదేవిధంగా విత్తన మరియు ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ పట్టికలు పరిశీలించడం జరిగింది. విత్తనాలు మరియు ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలని డీలర్లను హెచ్చరించడం జరిగింది. గోదాముల్లో తనిఖీల సందర్భంగా పలు దుకాణాల్లో పాత ధరతో కూడిన కాంప్లెక్స్ ఎరువులు గమనించడం జరిగింది. ఈ ఎరువులు అధిక ధరలకు అమ్మినచో లైసెన్స్ లు రద్దు చేస్తామని డీలర్లను హెచ్చరించడం జరిగింది. పాత ధరలతో కూడిన కాంప్లెక్స్ ఎరువులు వివరాలు దుకాణాల వారీగా మహాలక్ష్మి ట్రేడర్స్ 20-20-0-13 ఎంఆర్పి 1800, స్టాక్ 401 బ్యాగ్స్, సిద్ధి రామేశ్వర జనరల్ స్టోర్స్ 20-20-0-13 ఎంఆర్పి 1475 రూపాయలు, నిలువ 35 బ్యాగులు, 20-20-0-13 ఎంఆర్పి 1800, స్టాకు 240 బ్యాగ్స్, మన గ్రోమోర్ సెంటర్ 20-20-0-13 ఎంఆర్పి 1500, స్టాక్ 1480 బ్యాగులు, 20-20-0-13 ఎంఆర్పి 1800, స్టాక్ 447 బ్యాగులు, అగ్రోస్ రైతు సేవ కేంద్రం 20-20-0-13 ఎంఆర్పి 1500, స్టాక్ 350 బ్యాగులు, 20-20-0-13 ఎంఆర్పి 1800, స్టాక్ 400 బ్యాగులు, అన్నదాత ట్రేడర్స్ 20-20-0-13 ఎంఆర్పి 1800, స్టాకు 244 ఈ సందర్భంగా దుకాణదారులు పాత ధరలతో కూడిన కాంప్లెక్స్ ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు.



# ముగిసిన అన్న అక్క శిక్షణ కార్యక్రమం

బిచ్కుంద, జూన్ 20 (మనం న్యూస్): బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బిచ్కుంద లో కృత్రిమ మేధ, డిజిటల్ లెర్నింగ్ పై నిర్వహిస్తున్న రెండు రోజుల అన్నా- అక్క శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులకు కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ నిజామాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్ మాస్టర్ ట్రైనర్ గా హాజరై ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పట్ల అవగాహన కల్పించడంతో పాటు వాస్తవ సమయంలో సమస్య పరిష్కారంలో ఏఐ మరియు డిజిటల్ అభ్యాసం యొక్క ఉపయోగాలు, మెషిన్ లెర్నింగ్ మోడల్ పనితీరు విధానం, ఏఐ, డిఎల్, ఎమ్ఎల్ మరియు డిఎస్ ల మధ్య భేదాలు, సిసి మరియు జావా యొక్క ప్రాథమిక భావనలు,ప్రోగ్రామ్లో కోడ్ అంటే ఏమిటి, సురక్షిత ఇంటర్నెట్ కనెక్షన్ మరియు పబ్లిక్ వై-ఫై ప్రమాదాలు, నకిలీ వెబ్సైట్, స్కామ్ లింకులపై అవగాహన, సైబర్ భద్రత, అదేవిధంగా విద్యార్థుల నైతికత, హక్కులు మరియు బాధ్యతలు మొదలగు అంశాలను వివరించారు. ఈ రెండు రోజుల శిక్షణ పొందిన డిగ్రీ తృతీయ సంవత్సరం




చదువుతున్న విద్యార్థులు బిచ్కుంద పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు ఏఐ. డిజిటల్ నైపుణ్యాలపై జూలై మాసంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఐ ఇంటర్నషిప్ ప్రోగ్రాం నోడల్ అధికారులు డాక్టర్ వై. సంజీవరెడ్డి, వై. రేవతి, కె. అశ్విని, వైస్ ప్రిన్సిపాల్ డా . జి.వెంకటేశం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి.హన్మండ్లు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈఓ అశోక్

**– విద్యా ప్రమాణాల పెంపుతో పాటు అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన.**

నిజామాబాద్ రూరల్ , జూన్ 20 (మనం న్యూస్): సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) అశోక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా, మౌలిక సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మొదటగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన డీఈఓ, విద్యార్థినులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, సమస్యల గురించి ఆరా తీశారు.





అనంతరం విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేసి చదువులో ప్రతిభ కనబర్చాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డీఈఓ అశోక్ మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కేజీబీవీలో అడ్మిషన్లు మరింత పెరిగేలా ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేసి బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పర్వీన్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డీఈఓ పర్యటనతో విద్యార్థినులు, సిబ్బందిలో ఉత్సాహం నెలకొంది.



## అక్రమ ఇసుక రవాణాపై చీత అధికారుల మెరుపు దాడులు.

**ఆరు ట్రాక్టర్ల స్వాధీనం. కేసు నమోదు**

మెండోరా, జూన్ 20 (మనం న్యూస్): మెండోరా మండలంలోని సావేల్ గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై చీత అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్ వాహనాలను గుర్తించి పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ వాహనాలను అధికారులు స్థానిక పోలీసులకు అప్పగించగా, పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుహాసిని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో అక్రమ ఇసుక రవాణాదారుల్లో ఆందోళన నెలకొంది.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**– నేరాలకు దూరంగా ఉండాలని సూచించిన ఇందల్వాయి ఎస్ఐ సుమలత.**




నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్): ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామ జడ్పీ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందల్వాయి ఎస్ఐ సుమలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ., సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం, అవమానకర పోస్టులు చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని వివరించారు. అలాగే గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు.


విద్యార్థులు మంచి లక్ష్యాలతో చదువుపై దృష్టి సారించి, ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకుండా చట్టాలను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధారి, ఎల్లారెడ్డి మండలాలకు రూ.25 లక్షల నిధులు మంజూరు



ఎల్లారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గాంధారి మరియు ఎల్లారెడ్డి మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.25 లక్షల నిధులు విడుదల చేసారు. గాంధారి పట్టణంలోని ఎస్టీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లో పెండింగ్లో ఉన్న పనుల పూర్తి కోసం రూ.10 లక్షలు మంజూరు చేశారు. గండివేట్ తండాలో సీసీ డ్రెయిన్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు కేటాయించారు. ఈ పనుల ద్వారా గ్రామంలో పారిశుధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి తండాలో సీసీ డ్రెయిన్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులతో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.



ప్రజల అవసరాలే తన ప్రాధాన్యమని భావిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మరోసారి అభివృద్ధి పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ నిధుల మంజూరుతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 7657 కేసుల పరిష్కారం

**– ఆర్మూర్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి.**

ఆర్మూర్, జూన్ 20 (మనం న్యూస్): ఆర్మూర్ కోర్ట్ ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మండల్ లీగల్ సర్వీస్ ఛైర్పర్సన్,సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి ఆధ్వర్యంలో రాజీ కుదుర్చున్న ఇరువర్గాలకు సంబంధించిన పలు కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారించారు. జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ లు పాల్గొన్నారు. మొత్తం నాలుగు కోర్ట్ ల కేసులు కలిపి 7657 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారించారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుదురుపాక ప్రవీణ్ చందర్, ఉపాధ్యక్షులు గుంజల సుదర్శన్, సెక్రటరీ పోడేటి శంకర్, ట్రెజరర్ వడ్నాల రాజేందర్, గోపు అంజలి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ, లోక్ అదాలత్ సభ్యులు జక్కుల శ్రీధర్, ఎం.గంగారాం, న్యాయవాదులు లోక భూపతి రెడ్డి, అవరి రమేష్, షిండే, కొండి పవన్, గణేష్, కిరణ్, నందిన్, పూజిత, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది బ్యాంకు సిబ్బంది, కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణంలో సివిల్ సప్లయ్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ



భిక్కనూర్, జూన్ 20 ( మనం న్యూస్ ): భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) దుకాణంలో శనివారం సివిల్ సప్లయ్స్ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ టాస్క్ ఫోర్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యత, స్టాక్ నిర్వహణ, తూనిక యంత్రాల పనితీరు, బియ్యం బస్తాల బరువు, నిల్వల వివరాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులకు సరైన పరిమాణంలో, నాణ్యమైన బియ్యం అందుతున్నదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులు బియ్యం బస్తాల బరువును తనిఖీ చేయడంతో పాటు తూనిక యంత్రాల పనితీరును పరిశీలించారు. అలాగే స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలు, అందుబాటులో ఉన్న నిల్వలను సరిపోల్చి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ., ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, నాణ్యతను నిర్ధారించడమే లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో సివిల్ సప్లయ్స్ శాఖ అధికారులు, విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పాల్గొన్నారు.



# వానలు లేవు.. ఎరువులు లేవు..

**– అగ్ని పరీక్షలలో రైతులు**

కోటగిరి, జూన్ 20 (మనం న్యూస్): కోటగిరి, పోతంగల్ మండలాలలో రైతులు ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఖరీఫ్ సీజన్లో ప్రధానంగా వరి నాటు వేయాల్సిన సమయం వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జూన్ నెల ముగింపు దశకు చేరుకుంటున్న వానల జాడ కనిపించకపోవడం రైతులను కలవరపెడుతుంది. ఇప్పటికే ఉమ్మడి మండలాలలో కొందరు రైతులు బోర్ల నీటిపై ఆధారపడి నాట్లు వేశారు. మరికొందరు నారుమళ్లు సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఎండల తీవ్రత పెరగడంతో బోర్లలో నీటిమట్టం తగ్గిపోతుంది. కొన్ని ప్రాంతాలలో బోర్లు ఎత్తిపోతుండటంతో నాట్లు వేసిన పొలాలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. యాప్ ఆధారిత బుకింగ్ విధానం వల్ల రైతులు రోజంత మొబైల్ ఫోన్లకే పరిమితం అవుతున్నారు. ఎప్పుడు బుకింగ్ తెరుచుకుంటుందని వ్యవసాయ పనులు పక్కన పెట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు ప్రకృతి సహకరించకపోవడం, మరోవైపు సాగునీటి సమస్యలు, ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన సహాయని అందించాలని రైతుల కోరుతున్నారు.

# ఎల్లారెడ్డి అసెంబ్లీ పరిధిలోని బూత్ స్థాయి అధికారులకు శిక్షణ



ఎల్లారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): ఎల్లారెడ్డి మండలంలోని ఆర్ డి ఓ కార్యాలం వద్ద అసెంబ్లీ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఈ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతం కావడానికి 015-ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఎన్నికల నమోదు అధికారి, ఎల్లారెడ్డి కోరారు. అదేవిధంగా, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఎన్నికల జాబితాల స్వచ్ఛత, ఖచ్చితత్వం మరియు సమగ్రతకు సహకరించాలని కోరారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి పర్యవేక్షకులు మరియు బూత్ స్థాయి ఏజెంట్లు నిర్ణీత తేదీలు, సమయాలకు శిక్షణ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ నెల 25 నుండి ఇంటికి వెళ్లి సర్వే చేయవలెనని సూచించారు ఎలెక్షన్ కమిషన్ నిర్ణయించిన సమాయం లోపు పూర్తి చేయవలసిందిగా ఆర్డిఓ అన్నారు.

# మన ఊరు – మన భద్రత –మన బాధ్యత కార్యక్రమం నిర్వహణ

**– సీసీ కెమెరాలు, సైబర్ భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ సందీప్**



నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్): గ్రామాల భద్రత, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ధర్పల్లి మండలం చల్లగరిగే గ్రామంలో శనివారం మన ఊరు - మన భద్రత - మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ గ్రామ ప్రజలను ఉద్దేశించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ., గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. నేరాలు జరిగిన సందర్భాల్లో నిందితులను గుర్తించడం, దర్యాప్తును వేగవంతం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్వర్డులు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అలాగే రహదారి భద్రతపై మాట్లాడిన ఎస్ఐ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం, తీవ్ర గాయాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు చట్టాలను గౌరవిస్తూ భద్రతపై అవగాహనతో వ్యవహరిస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఎస్ఐ సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలను ఖండించిన టూటా

**– 2014 అధ్యాపకుల నియామకాల అంశం కోర్టు పరిధిలోనే ఉంది: టూటా.**



నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్) తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2012 నోటిఫికేషన్ ద్వారా 2014లో నియమితులైన అధ్యాపకులపై ఇటీవల కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా ఏకపక్షమైనవని, వాస్తవాలను వక్రీకరించే విధంగా ఉన్నాయని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) తీవ్రంగా ఖండించింది. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టూటా నాయకులు మాట్లాడుతూ., హైకోర్టులోని డబ్ల్యూపీ నంబర్ 5566లో 2025 అక్టోబర్ 31న వెలువడిన సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ 2025 నవంబర్ 26న సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. సస్పెండ్ అయిన తీర్పును ఆధారంగా చేసుకుని వెంకట్ నాయక్ అనే వ్యక్తి పదేపదే వినతిపత్రాలు ఇస్తూ సమాజానికి, మీడియాకు తప్పుడు సమాచారం అందిస్తూ అధ్యాపకులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నియామక ప్రక్రియలో పాల్గొని ఫలితం అనుకూలంగా రాకపోయిన తర్వాత అదే ప్రక్రియను సవాలు చేయరాదనే న్యాయసూత్రాన్ని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ అంశాలు డివిజన్ బెంచ్ పరిశీలనలో ఉన్నందున, కేసు తుది తీర్పు వెలువడకముందే ఒక వర్గం తమ అభిప్రాయాలను తుది న్యాయస్థితిగా ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు ఎన్నో ఏళ్లుగా బోధన, పరిశోధన, పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులు, పరిశోధకులకు సేవలందిస్తున్నారని తెలిపారు. కోర్టు తుది నిర్ణయం రాకముందే వారి ఉద్యోగ భద్రత, గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయడం బాధాకరమన్నారు.

**పదోన్నతులకు కోర్టు కేసుతో సంబంధం లేదు.**

2014లో నియామకం పొందిన అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ 11న జారీ చేసిన లేఖలో సూచించిందని టూటా నాయకులు తెలిపారు. అలాగే పదోన్నతుల ప్రక్రియను కొనసాగించాలని అడ్వకేట్ జనరల్ తన న్యాయాభిప్రాయంలో పేర్కొనగా, 2025 జనవరి 4న జరిగిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలోనూ పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని తీర్మానించిందన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పును సవాలు చేస్తూ విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు డివిజన్ బెంచ్ను ఆశ్రయించగా, 2025 నవంబర్ 26న డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అంశం కోర్టులోనే పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై అసత్య ప్రచారం చేస్తూ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు కొనసాగితే, సంబంధిత వ్యక్తులపై పరువునష్టం (డిఫమేషన్), కోర్టు ధిక్కరణ (కాంటెంప్ట్) తదితర చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అసోసియేషన్ వెనుకాడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టూటా అధ్యక్షుడు డాక్టర్ ఎ. పున్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్. మోహన్ బాబు, ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ బాలకిషన్తో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ ప్రసన్న రాణి, ప్రొఫెసర్ విద్యావర్ధిని, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డాక్టర్ అంజయ్య, డాక్టర్ ధరావత్ నాగరాజు, డాక్టర్ సబిత, డాక్టర్ హరిత, డాక్టర్ లక్షణ చక్రవర్తి, డాక్టర్ రమణాచారి, డాక్టర్ ప్రసన్నశీల తదితరులు పాల్గొన్నారు.

# మల్తుమ్మెద బస్టాప్ వద్ద రోడ్డు ప్రమాదం

**– వ్యక్తికి తీవ్ర గాయాలు**

నాగిరెడ్డిపేట్, జూన్ 20 (మనం న్యూస్): మల్తుమ్మెద గ్రామ బస్టాప్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు కోసం వేచి ఉన్న జక్కుల భూషణం (64)ను గోపాల్పేట్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న ట్రాలీ ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో గాయపడిన భూషణంను చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. వాహనాన్ని నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై ట్రాలీ ఆటో డ్రైవర్ తగారి రత్నయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతుల నిరసనలకు ప్రభుత్వం స్పందించడంలేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శ.
- ధాన్యం కొనుగోలులో కేంద్ర కోటా విధానాన్ని తప్పుబట్టిన మాజీ ఎమ్మెల్యే.
- రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు బీమా బీఆర్ఎస్ ఘనత.
- రైతు భరోసా మూడు విడతలు బకాయి పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణ.
- ఎరువుల పంపిణీలో యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్.



కామారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరోపించారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ., ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో రైతులకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కోటా మేరకే ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్.**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానానికి చేరుకుందని గంప గోవర్ధన్ గుర్తు చేశారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం వల్లే వ్యవసాయం అభివృద్ధి చెందిందని అన్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తక్కువ దిగుబడి వచ్చే వంగడాలను మాత్రమే సాగు చేస్తే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతుల నడ్డి విరిచే చర్యగా అభివర్ణించారు.

**దేశంలోనే తొలిసారిగా రైతులకు పెట్టుబడి సహాయం.**

దేశంలోనే తొలిసారిగా రైతులకు పెట్టుబడి సహాయం అందించే ఆలోచనను కేసీఆర్ అమలు చేశారని, రైతు బీమా ద్వారా రైతు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లించడంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన మూడు విడతల సాయాన్ని ప్రభుత్వం నిలిపివేసిందని, రైతాంగాన్ని నీవంగా మోసం చేస్తోందని విమర్శించారు. ఎరువుల పంపిణీలో అమలవుతున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి రైతులకు నేరుగా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**బీజేపీ ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే లక్ష్యంగా పనిచేస్తోంది.**

ముఖ్యమంత్రి అనేకసార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ఏమీ సాధించలేదని ఆరోపించిన గోవర్ధన్, రైతు డిస్కుల పేరుతో రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆరోపించిన ఆయన, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు.



# ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి పాఠశాలలకు హాస్టళ్లకు రూ.85.50 లక్షల మంజూరు

ఎల్లారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే లక్ష్యంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పాఠశాలలు, బీసీ హాస్టళ్లలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించి మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి మొత్తం రూ.85.50 లక్షలను మంజూరు చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిధులను కేటాయించారు.


**మంజూరైన పనుల వివరాలు**

ఎల్లారెడ్డి మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు, లింగంపేట్ మండలం బీసీ బాలుర వసతి గృహం మరమ్మతుల కోసం రూ.8 లక్షలు, రాజంపేట్ మండలం, గూడి తండా ఎంపీపీయస్ పాఠశాలలో కొత్త తరగతి గదుల నిర్మాణానికి రూ.5 లక్షలు, తాడ్వాయి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో కొత్త తరగతి గదుల నిర్మాణానికి రూ.15 లక్షలు, సదాశివనగర్ మండలం బీసీ బాలుర హాస్టల్ మరమ్మతుల కోసం రూ.2.50 లక్షలు మరియు కల్వరాల్ గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి రూ.15 లక్షలు,

నాగిరెడ్డిపేట మండలం, తాండూర్ గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఫ్లోరింగ్ పనుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం వేలాది మంది విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుంది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెరగడంతో పాటు హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి కల్పించబడనుంది.







విద్యార్థుల సంక్షేమం, గ్రామీణ విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అనే నమ్మకంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి అభినందనీయమని ప్రజలు కొనియాడుతున్నారు.



# యూరియా కొరత లేకుండా చర్యలు

- రైతులకు యాప్‌పై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచన.
- జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు ఉంచాలని ఆదేశం.
- గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచన.

కామారెడ్డి, జూన్ 20 (మనం జిల్లా ప్రతినిధి): జిల్లాలో రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో తగిన నిల్వలు ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో వ్యవసాయ శాఖ, మార్క్ఫెడ్, సహకార శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించి ఎక్కడా కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులకు తెలిపారు. ఎరువుల లభ్యత, పంపిణీ వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన యాప్పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు యాప్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, వ్యవసాయ శాఖ, మార్క్ఫెడ్, సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్ తారాబాయికి వినతి.





రుద్రూర్, జూన్ 20 (మనం న్యూస్): రుద్రూర్ మండల కేంద్రంలోని మల్లయ్య గుట్టకు వెళ్లే దారిలో నక్కల ఒర్రె పోయే రోడ్డు, సాసర గుంట కట్ట నెం 301 ఈ రెండు రోడ్లను ఏంబరి యమన్ అను వ్యక్తి 50 సంవత్సరాలనుండి ఉన్న రోడ్డును కబ్జా చేయడమే కాకుండా నక్కల ఒర్రె రోడ్డు సుమారు 20 ఫీట్లు కూడా జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో తోడేస్తున్నారు. రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం రైతులు తహసీల్దార్ తారాబాయికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ., రోడ్డు కబ్జా గురించి ఎవరైనా రైతులు అడిగితే వాళ్లపై దౌర్జన్యం చేయడమే కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ భూమిలును సర్వే చేసి ఈ వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు భోజగౌండ అనిల్, కొత్తపల్లి రవికిరణ్, సూరజ్ శ్రీనివాస్, బుద్దె శివకుమార్, బైండ్ల అనిల్, బుద్దె రమేష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించండి

మోర్తాడ్, జూన్ 20 (మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల సంయుక్త అధ్యక్షులు కిషన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సత్తెమలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ., గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెంచుతామన్న వేతనాలను వెంటనే అమలు చేయాలని, ఒకటవ తేది నాడే జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని తద్వారా వారికి పని భారం తగ్గించాలని కోరారు. మల్టీపర్పస్ 51 జీవోను రద్దు చేసీ కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబానికి పది లక్షల గ్రాట్యూటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఎంపీడీఓకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘము జిల్లా నాయకులు దయల్ సింగ్, కిషన్, దశరథ్, మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు, గంగు, ముత్తన్న, గంగు, ముత్తక్క, నర్సయ్య, సువర్ణ, చిన్నక్క, గజానంద్, ముత్తు, గంగారాం, మజీద్, పోశ్శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

# తెయులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**– యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గదర్శి.**
**– ప్రొఫెసర్ జి. రాంబాబు.**

నిజామాబాద్ రూరల్, జూన్ 20 (మనం న్యూస్): తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ., యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన వరమని అన్నారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య పరిరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని





పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ శ్రీ జీవన్ రావు పాల్గొనేవారికి 'సూపర్ బ్రెయిన్ యోగా' ప్రాముఖ్యతను వివరించారు. ఈ యోగా విధానం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.

మోస్రా హెల్త్ సెంటర్ యోగా ఇన్స్ట్రక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ., యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ సాధ్యమవుతాయని చెప్పారు. ప్రతి వయస్సు వారు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు.

ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె. అపర్ణ మాట్లాడుతూ., యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.



ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. శ్రీనివాస్, డా. అలీం ఖాన్, నర్సయ్య, క్రీడల ఇన్చార్జి డా. బి.ఆర్. నేతా, డా. నందిని తదితరులు పాల్గొన్నారు. యోగా సాధనతో పాటు ఆరోగ్య చైతన్య సందేశాలను విద్యార్థులకు అందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఆర్యవైశ్య మహాసభ నాయకులు

భిక్కనూర్, జూన్ 19 (మనం న్యూస్ ): ఇటీవల ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కైలాస్ శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ ప్రాంతీయ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్ శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డిని ఆయన హైదరాబాద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఇంద్రకరణ్ రెడ్డిని పరామర్శించిన వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ., ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలోనూ మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ను ఏర్పాటు చేయడంతో పాటు అధికారికంగా వాసవి మాత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ ఆ సమాజానికి ప్రత్యేక గౌరవం కల్పించిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యుల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి




చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాస్, శనిశెట్టి గౌరీశంకర్ మాట్లాడుతూ., ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా సమాజ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## ఫరీద్పేట్ సర్పంచ్పై చర్యలకు రంగం సిద్ధం

**– ఫరీద్పేట్ గ్రామ సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు.**
**– రూ.9.61 లక్షల ప్రజాధనాన్ని అక్రమంగా వినియోగించారంటూ ఫిర్యాదు.**
**– ఒకే పనికి రెండుసార్లు బిల్లులు పొందినట్లు ఆరోపణ.**

కామారెడ్డి, జూన్ 20 (మనం న్యూస్): కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ మండలం ఫరీద్పేట్ గ్రామ సర్పంచుపై వచ్చిన నిధుల దుర్వినియోగ ఆరోపణలను రాష్ట్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ప్రజాధనాన్ని అక్రమంగా వినియోగించారంటూ వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సర్పంచ్ తన వాళ్లకు కాంట్రాక్టులు అప్పగించి రూ.9.61 లక్షల ప్రజాధనాన్ని



TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, A.C. Guards, Hyderabad.

G. Lingya Naik, IAS
Secretary

Off: 29801522
E-Mail: sec.telangana@gmail.com, sec-ts@nic.in,
Website: tsec.gov.in

Lr.No.779/TGSEC-PR/2026 Dated:27.05.2026

To
The Collector & District Election Authority,
Kamareddy District.

Sir,

Sub: - TGSEC – PR – Representation received regarding allegations against Sri Narsimha Reddy, Sarpanch Fareedpet GP, Palwancha Mandal, Kamareddy district – Reg.

Ref: - Representation dt.25.05.2026 of Sri Gurjala Madhusudan Reddy, S/o Gurjala Ram Reddy, R/o Nizamabad received through mail.

***

The representation received in the Commission vide reference is forwarded herewith for taking necessary action as the matter does not pertains to the Commission.

Yours faithfully,
Sd/- G. Lingya Naik
SECRETARY

Copy to
The District Panchayat Officer, Kamareddy district.
The Petitioner (through mail)

//Attested//
Assistant Secretary

దుర్వినియోగం చేశారని సామాజిక కార్యకర్త మధుసూదన్రెడ్డి ఫిర్యాదు చేశారు. ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించడం, జరగని డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిధులను మళ్లించడం వంటి ఆరోపణలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యా నాయక్ ఫిర్యాదును జిల్లా కలెక్టర్కు పంపిస్తూ విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నోటీసు ప్రతిని జిల్లా పంచాయతీ అధికారికి కూడా పంపడంతో సర్పంచ్ సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

# ఘనంగా 40వ ఒలింపిక్ డే రన్

**ముఖ్య అతిథిగా, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్.**

**– జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల నుంచి సరస్వతి శిశు మందిర్ వరకు రన్ నిర్వహణ.**

**– పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు.**

**– అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్వీ గిరి, జిల్లా ఒలింపిక్ కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్.**

కామారెడ్డి, జూన్ 20 (మనం జిల్లా ప్రతినిధి): అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ ఒలింపిక్ డే రన్ శనివారం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఒలింపిక్ డే రన్కు




శ్రీకారం చుట్టారు. జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల, కామారెడ్డి వద్ద ప్రారంభమైన ఈ రన్ కాకతీయ నగర్లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. మార్గమంతా విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒలింపిక్ స్ఫూర్తిని చాటిచెప్పారు. పాల్గొన్నవారు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలతో ఉత్సాహంగా ముందుకు సాగారు.

**క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికీ దోహదపడతాయని అన్నారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఒలింపిక్ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా ఐక్యత, స్నేహభావం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి వంటి





విలువలను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒలింపిక్ స్ఫూర్తిని తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్వీ గిరి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఒలింపిక్ డే రన్ విజయవంతంగా నిర్వహించడంపై నిర్వాహకులను పలువురు అభినందించారు.

---




# సీసీ టీవీపై గ్రామస్తులకు అవగాహన

**– ఎస్ ఐ సతీష్.**

కమ్మర్ పల్లి, జూన్ 20 (మనం న్యూస్): ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరియు మన ఊరు - మన భద్రత, మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా శనివారం కమ్మర్పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ  సతీష్ పాల్గొని గ్రామస్థులకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీటీవీ వ్యవస్థలు గ్రామ భద్రతను పెంపొందించడంలో, నేరాల నివారణలో, అనుమానాస్పద వ్యక్తులు మరియు సంఘటనలను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే సీసీటీవీ కెమెరాలు 24 గంటల పర్యవేక్షణ ద్వారా సంఘవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో పోలీసులకు సహాయపడతాయని, ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొని గ్రామ భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



---

# నాగిరెడ్డిపేట్‌లో బీజేపీలో భారీ చేరికలు

నాగిరెడ్డిపేట్, జూన్ 20 (మనం న్యూస్): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్  హాజరయ్యారు. అలాగే నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, నాగిరెడ్డిపేట్ మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్తో పాటు మండల బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన వారికి నాయకులు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా నీలం చిన్నరాజు మాట్లాడుతూ., వాళ్లకు ఏదో బెదిరింపులు





చేస్తా ఉన్నారు. అయినా గానీ రైతులు గాని, యువకులు గానీ, మహిళలు గానీ కచ్చితంగా భారతీయ జనతా పార్టీ వైపే వారి ఆత్మలో ఉన్నది, వారి గుండెలో ఉన్నది వారు భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గానీ భారతని ఈ ప్రపంచమే ఒక రాజుగా చూస్తావున్నామని, ప్రజలు కూడా ఈ దేశంలో ఉన్న రాబోయే రోజులలో ఇప్పుడు 22 రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలను



ఏర్పరచుకొని ఉన్నదని తెలిపారు. రాబోయే రోజులలో మిగతా రాష్ట్రాల్లో కూడా ఇప్పుడు రాబోయే రోజుల్లో పంజాబ్, కర్ణాటక, రేపు తెలంగాణలో కూడా జెండా ఖచ్చితంగా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి జెండా కూడా ఎగురవేస్తామని చెప్పి సందర్భంగా తెలియజేస్తున్నామని తెలిపారు.

---

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించండి

మోర్తాడ్, జూన్ 20 (మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల సంయుక్త అధ్యక్షులు కిషన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సత్తెమలు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట






ధర్నా చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని ఆరోపించారు.




గ్రామపంచాయతీ కార్మికులకు పెంచుతామన్న వేతనాలను వెంటనే అమలు చేయాలని, ఒకటవ తేది నాడే జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని తద్వారా వారికి పని భారం తగ్గించాలని కోరారు. మల్టీపర్పస్ 51 జీవోను రద్దు చేసి కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబానికి పది లక్షల గ్రాట్యూటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఎంపీడీఓకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘము జిల్లా నాయకులు దయల్ సింగ్, కిషన్, దశరథ్, మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు, గంగు, ముత్తన్న, గంగు, ముత్తక్క, నర్సయ్య, సువర్ణ, చిన్నక్క, గజానంద్, ముత్తు, గంగారాం, మజీద్, పోశెట్టి,తదితరులు పాల్గొన్నారు.